మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 24
పేజీలు : 3

ఆదివారం 10.08.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## మాటలతో నిర్వచించలేనిది మా అనుబంధం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీశుభాకాంక్షలు

**టి మీడియా, ఆగస్టు 9,హైదరాబాద్:**




రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం మంత్రి సీతక్కతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు రేవంత్. సోదరి సీతక్క పట్ల ఉన్న అనురాగాన్ని ప్రతిబింబిస్తూ.. ఎక్స్ వేదికగా సీఎం ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.అక్షరాలతో రచించలేనిది%ౌ% మాటలతో నిర్వచించలేనిది%ౌ% సీతక్కతో నా అనుబంధమని, ప్రతి రాఖీ పౌర్ణమి నాడు ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుందంటూ'.. సీతక్కతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనైయ్యారు సీఎం రేవంత్. తనకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ, సీనియర్ నాయకురాలు గీతారెడ్డి, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ సుజాతకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు.

## జేఎన్‌టీయూ

# తప్పటడుగులు

### కేఎఫ్ఆర్‌యూ సంస్థతో ఎంవోయూపై దుమారం








- జర్మనీ లోని టాప్-3 వర్సిటీ అంటూ ప్రచారం
- ఫౌండేషనే.. వర్సిటీ కాదంటూ ఫిర్యాదులు

**టి మీడియా, ఆగస్టు 9,హైదరాబాద్ బ్యూరో :**

ఇటీవలే జర్మనీకి చెందిన 'రోట్లింజన్ నాలెడ్జ్ ఫౌండేషన్ యూనివర్సిటీ'(కేఎఫ్ఆర్‌యూ) పేరుతో జేఎన్టీయూ కుదుర్చుకున్న ఒప్పందం దుమారం రేపుతున్నది. నకిలీ విద్యాసంస్థతో ఎంవోయూ కుదుర్చుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనేక ఆరోపణలు వస్తున్నా.. వర్సిటీ అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. మొండిగా ముందుకెళ్తే, విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ సర్టిఫికెట్లు చెల్లుబాటు కాకపోతే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై జేఎన్టీయూ రిజిస్ట్రార్ కే వెంకటేశ్వర్‌రావును 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన జేఎన్టీయూ అకడమిక్ డైరెక్టర్ ఫోన్ నంబర్లను సంప్రదిస్తే కౌన్సిలర్లు బదులిస్తున్నారు. జేఎన్టీయూ ఇటీవలే జర్మనీకి చెందిన రోట్లింజన్ నాలెడ్జ్ ఫౌండేషన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఇందులో భాగంగా ఐదున్నరేండ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ అండ్ మాస్టర్స్, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ఇన్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ (ఐఐబీఎంపీ), రెండేండ్ల ఇంటర్నేషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్ (ఐఎంపీ) కోర్సులు నిర్వహించనున్నారు. ఈ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ తుది దశకు చేరుకున్నది. అయితే జర్మనీలో 'రోట్లింజన్ హెూప్ షఉ లే' అనే యూనివర్సిటీ కూడా ఉన్నది. ఈ వర్సిటీకి రోట్లింజన్ నాలెడ్జ్ ఫౌండేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఇటీవలే కొందరు జేఎన్టీయూకు మెయిల్ ద్వారా ఫిర్యాదుచేశారు. జర్మన్ అకడమిక్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ 'డాడ్'లో కూడా కేఎఫ్ఆర్‌యూ నమోదుకాలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఒకే పేరు ఉండటంతో ఫౌండేషన్‌నే వర్సిటీగా భావిస్తున్నారంటూ వివరణ ఇచ్చారు. జేఎన్టీయూకు ఫౌండేషన్‌కు, వర్సిటీకి మధ్య తేడా కూడా తెలియదా? అని ప్రశ్నించారు.

జేఎన్టీయూలోనే గందరగోళం 'రోట్లింజన్' అనేది జర్మనీలోని ఒక ప్రాంతం. 'హెూప్ షఉ లే' అంటే జర్మనీలోని ఒక యూనివర్సిటీ. నిజమైన 'రోట్లింజన్ హెూప్ షఉ లే' యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో జేఎన్టీయూతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఎక్కడా లేదు. జేఎన్టీయూ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 'నాల్జెడ్ ఫౌండేషన్ ఆఫ్ రోట్లింజన్ యూనివర్సిటీ జర్మనీ' అని పొందుపరిచారు. జేఎన్టీయూ వెబ్‌సైట్‌లోని ఇన్ఫర్మేషన్ బుక్‌లెట్‌లో 'రోట్లింజన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లయిడ్ సైన్స్' అని పేర్కొన్నారు. మరోచోట 'రోట్లింజన్ నాలెడ్జ్ ఫౌండేషన్ యూనివర్సిటీ (కేఎఫ్ఆర్‌యూ)' అని ప్రచురించారు. ఇది తీవ్రగందరగోళానికి దారి తీస్తున్నది. మూడింటిలో ఏ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విద్యావేత్తలు, తల్లిదండ్రులు కూడా ఇదే అంశంపై జేఎన్టీయూ హెల్ప్‌లైన్లకు ఫోన్లు చేసి ఆరా తీస్తున్నారు. అయినా వర్సిటీ వర్గాల నుంచి సరైన సమాధానం రావడం లేదు. వాస్తవానికి యూరోపియన్ చట్టాల ప్రకారం యూరప్ ఖండం వారెవరైనా జర్మనీలో విద్యాసంస్థలు పెట్టుకోవచ్చు. వ్యాపారం చేసుకోవచ్చు. బల్గేరియా వంటి చిన్న దేశాల్లో విద్యా సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకుని జర్మనీలో శాఖలను తెరుస్తుంటాయి. ఈ ఫౌండేషన్ కూడా అదే కోవకు చెందినదై ఉంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆన్‌లైన్‌లో రోట్లింజన్ నాలెడ్జ్ ఫౌండేషన్ వర్సిటీకి, రోట్లింజన్ హెూప్ షఉ లే వర్సిటీకి సంబంధం లేదని స్పష్టం అవుతున్నది.

### సమాధానం లేని ప్రశ్నలెన్నో...

-ఒప్పందంలో అనేక ప్రశ్నలకు సమాధా నంలేక అనుమానాలు కలుగుతున్నాయి.

-సాధారణంగా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ప్రో వైస్‌చాన్స్‌లర్, రెక్టార్ ఉంటారు. ఆఖరికి రిజిస్ట్రార్, డీన్‌తోనైనా ఒప్పందం చేసుకోవచ్చు. కానీ జేఎన్టీయూ మాత్రం కేఎఫ్ఆర్‌యూ సీఈవోతో ఎలా ఒప్పం దం కుదుర్చుకున్నదన్నది? యూనివర్సిటీకి సీఈవో ఉంటారా?

-ఒకే యూనివర్సిటీ ఒకే వెబ్‌సైట్ లింక్ ఉండాలి. కానీ కేఎఫ్ఆర్‌యూలో రెండు సర్వర్లున్నాయి.

- రోట్లింజన్ యూనివర్సిటీ జర్మనీలోని టాప్-3 యూనివర్సిటీ అని కన్సల్టెన్సీ ప్రచారం చేస్తున్నది. 'డాడ్' వెబ్ సైట్‌ను పరిశీలిస్తే జర్మనీలోని టాప్-30 వర్సిటీల్లో కూడా ఈ విద్యాసంస్థ లేదు కదా?జర్మనీలో మెకానికల్, ఈఈఈ వంటి బ్రాంచిల్లో చేరితేనే ఉద్యోగాలుంటాయి. కంప్యూటర్ సైన్స్ కోర్సుకు అంతగా డిమాండ్ లేదు. మరి మెరిట్ చూడకుండా.. వచ్చిన వాళ్లను వచ్చినట్టు ఈ కోర్సుల్లో ఎందుకు చేర్చుకున్నట్టు? కేఎఫ్ఆర్‌యూ 2024లో రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ కాలేజీతో ఒప్పందం కుదుర్చుకున్నది. అప్పుడు డెనియల్ గిగీస్‌ను 'నాలెడ్జ్ ఫౌండేషన్ రోట్లింజన్ యూనివర్సిటీ'కి మేనేజింగ్ డైరెక్టర్‌గా పేర్కొన్నారు. జేఎన్టీయూతో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు సీఈవోగా పేర్కొన్నారు. ఇప్పటికైనా జేఎన్టీయూ స్పందించాలని, ఫిర్యాదులపై విచారణ జరపాలని, తమ అనుమానాలకు సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు

**ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు**

**టి మీడియా, ఆగస్టు 9,అల్లూరి సీతారామరాజు :**




అవకాశాలు కల్పిస్తే గిరిజనులు అద్భుతాలు సృష్టిస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించిన సీఎం తొలుత పాడేరు మండలం వంజంగిలో వనదేవతల ఆలయాన్ని దర్శించుకున్నారు. గిరిజన సంప్రదాయ వేడుకల్లోనూ పాల్గొన్నారు. అక్కడే సమీపంలోని కాఫీ తోటలను పరిశీలించి వారితో ముచ్చటించారు. అనంతరం లగిశపల్లిలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరకు కాఫీని సేవించారు. గిరిజన సహకార సంఘం-జీసీసీ నూతన ఉత్పత్తులను పరిశీలించారు. అదేవిధంగా జీసీసీ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఏజెన్సీలో డ్రగ్స్, గంజాయి నివారణ చర్యలపైనా ఆరా తీశారు. ఈగల్ బృందం పనితీరును ముఖ్యమంత్రికి ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, అల్లూరు జిల్లా ఎస్పీ వివరించారు. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతమని చంద్రబాబు పేర్కొన్నారు. మళ్లీ జన్మ ఉంటే తాను ఇక్కడ పుట్టాలని అనుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛమైన, అందమైన కొండలు ఇక్కడ దర్శనమిచ్చాయని తెలిపారు. మంచి మనసు ఉండే ప్రజలు ఈ ప్రాంతంలో ఉన్నారని వివరించారు.ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం. విత్తన పండగ నుంచి సంక్రాంతి వరకు పండుగలు చేసుకుంటున్నారు. గిరిజనులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. సంపద సృష్టించేందుకు అన్ని వసతులు ఉన్నాయి. పాలకులు సరిగా చేయలేక గిరిజనులకు ఇబ్బందులు. నేను సీఎంగా ఉన్నప్పుడు చైతన్యం కార్యక్రమం తీసుకొచ్చామని' చంద్రబాబు వ్యాఖ్యానించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని మొదట ఆలోచించింది ఎన్టీఆర్. ఇక్కడి ఉద్యోగాలకే మీకే రిజర్వేషన్ చేసిన వ్యక్తి ఎన్టీఆర్. జీఓ నంబర్ 3 కూడా తీసుకొచ్చింది నేనే. రెండుసార్లు జీఓలు పోగొట్టింది కాంగ్రెస్, వైఎస్సార్సీపీనే. హక్కులు కాపాడుతూ ముందుకెళ్తేనే మీ జీవితాల్లో వెలుగులు సాధ్యం. గిరిజనుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం. ఈ ప్రాంతాల్లో ఐటీడీఏలో ఐఏఎస్‌లను నియమించి ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. ఏడు ఐటీడీఏలు సమర్థంగా పనిచేయాలనే ఐఏఎస్‌లను ఉంచాం. పింఛన్లు పెంచుతానని ముందే చెప్పాను. ఏప్రిల్ నుంచే అమలు చేశాను. 4,82,000ల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితం పథకాన్ని నేనే ప్రారంభించాను." - చంద్రబాబు, ముఖ్యమంత్రి అవకాశాలు కల్పిస్తే గిరిజనులు అద్భుతాలు సృష్టిస్తారన్న చంద్రబాబు సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలకు భవనాల కోసం నిధులు విడుదల చేస్తున్నామని వివరించారు. ఆదివాసీ ప్రాంతాలకు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. డోలీ మోతలు లేని గిరిజన గ్రామాలుగా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటలు వేద్దామని పర్యాటక హబ్‌గా మారుద్దామని చంద్రబాబు తెలిపారు. గిరిజనుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో ఏపీ స్టడీ సర్కిళ్లు పెట్టినట్లు వివరించారు. రూ. 150 కోట్లతో రెసిడెన్షియల్ స్కూళ్లకు భవన నిర్మాణాలు మంజూరు చేశామని గుర్తుచేశారు. సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏలలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించేందుకు ఒక్కొక్క దానికి రూ. 50 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. గ్రామీణ ఆవాస్ యోజన కింద 54,000ల ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఏడు అన్న క్యాంటీన్లకు డబ్బులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. మరోవైపు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించి ఏమార్చినట్లే ఇప్పుడు కూడా రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడిన వైఎస్సార్సీపీ నేతలు ఇప్పుడు సర్కార్ కళు ్లగప్పాలని చూస్తున్నారని విమర్శించారు. ఇప్పుడూ అలానే చేద్దామంటే కుదరదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే పీ-4 పథకం ద్వారా కొందరు బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శులు ముందుకొచ్చారు. వారిని చంద్రబాబు అభినందించారు.

## ఏజెన్సీ నుంచి పిల్లలను తెచ్చారు

- సృష్టికేసులో మరో ముగ్గురు అరెస్టు
- కేజీహెచ్‌కి చెందిన ముగ్గురు డాక్టర్ల అరెస్టు
- మరో ముగ్గురు మధ్యవర్తులు అరెస్టు

**టి మీడియా, ఆగస్టు 9,హైదరాబాద్ బ్యూరో :**




సరోగసీ ముసుగులో ఎంతోమందిని మోసం చేసిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో విశాఖ కేజీహెచ్‌కు చెందిన ముగ్గురు డాక్టర్లు అరెస్టు కావడం కలకలం రేపింది. ఇదే కేసులో మరో ముగ్గురు డాక్టర్ల పాత్ర ఉన్నట్లు గుర్తించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వారి బ్యాంకు అకౌంట్లు, ఇతర వివరాలపై ఆరా తీస్తున్నారు. అరెస్టైన కేజీహెచ్ డాక్టర్ల నుంచి ఆ ముగ్గురి సమాచారం రాబట్టేందుకు కస్టడీకి కోరే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఇదే కేసులో మధ్యవర్తులుగా వ్యవహరించిన విజయ, రత్న, సరోజ అనే ముగ్గురు మహిళలను సైతం తాజాగా అరెస్టు చేశారు.

### వైఎస్సార్సీపీ నేత సోదరుడు కీలకం...

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో అరెస్టయిన వైద్యుడు వాసుపల్లి రవి విశాఖ కేజీహెచ్ ఎనస్థీషియాలజీ విభాగాధిపతిగా, డిప్యూటీ సూపరింటెండెంట్‌గానూ పనిచేస్తున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ విశాఖ దక్షిణ నియోజకవర్గ బాధ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ సోదరుడు. వైఎస్సార్సీపీ హయాంలో డాక్టర్ రవికి బదిలీ అయినా కొద్దిరోజుల్లో డిప్యుటేషన్‌పై తిరిగి కేజీహెచ్‌కే వచ్చారు. డాక్టర్ రవికి 'సృష్టి ఫెర్టిలిటీ సెంటర్' బాగోతంలో డాక్టర్ నమ్రత భారీగా డబ్బులు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది.కలిసి చదివారు, కలిసి అక్రమాలు చేశారు: డాక్టర్ రవి, ఇదే కేసులో అరెస్టయిన గైనకాలజీ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషాదేవి, డాక్టర్ నమ్రత కలిసి ఆంధ్రా మెడికల్ కాలేజీ 1988 బ్యాచ్‌లో ఎంబీబీఎస్ పూర్తిచేశారు. డాక్టర్ ఉషాదేవి సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో ప్రసూతి వైద్యం అందించేవారు. పిల్లల ఆరోగ్యస్థితిని పీడియాట్రీషియన్ వైద్యురాలు విద్యుల్లత పర్యవేక్షించేవారని తెలుస్తోంది.అమ్మిందెవరు? - కొన్నదెవరు?: 2018 నుంచి 2023 వరకు విశాఖ జడ్పీ రోడ్డులో ఒక బిల్డింగ్?లో సృష్టి హాస్పిటల్? కొనసాగింది. 2023 తర్వాత దానిపక్కనే ఉన్న మరొక బిల్డింగ్?లోకి మార్చారు. కొత్త బిల్డింగ్?లో బోర్డు పెట్టకుండా 5, 6 అంతస్తులను అద్దెకు తీసుకున్నారు. శిశువిక్రయాల్లో 80 శాతం అరకు, పాడేరు, ఒడిశా వంటి ఏజెన్సీ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సరోగసీ కోసం వచ్చినవారి అండాలు, వీర్యం సేకరించి, అద్దెగర్భం ఎవరిదో చెప్పకుండానే కథ నడిపించేవారు. ఏజెన్సీలో గర్భిణులను ముందస్తుగానే గుర్తించి, వారితో ఒప్పందాలు చేసుకున్నాక, కాన్పు చేసి ఆ పిల్లలను డబ్బులిచ్చినవారికి 'సరోగసీ' పేరుతో ఇచ్చేవారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పిల్లలను ఎవరు అమ్మారు? ఎవరు కొన్నారనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు.కాగా ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారంటూ పలు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ మేరకు ఇటీవల మరో 4 ఎఫ్ఐఆర్‌లను పోలీసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. తమకు ఇచ్చిన మెడికల్ రిపోర్టులను తీసుకొచ్చి పలువురు బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు.

## 334 రాజకీయ పార్టీలను..

### జాబితా నుంచి తొలగించిన ఈసీ

**టి మీడియా, ఆగస్టు 9,న్యూఢిల్లీ:**




దేశవ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్ జాబితా నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించింది. 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు 2019 నుంచి ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని ఈసీ తెలిపింది. ముఖ్యమైన ఈ షరతును నెరవేర్చడంలో విఫలమైనందుకు రిజిస్టర్ అయిన 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు శనివారం పేర్కొంది.కాగా, గుర్తింపు లేని ఈ 334 రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవని ఈసీ తెలిపింది. అయితే జాబితా నుంచి తొలగించిన ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవని పేర్కొంది. మొత్తం 2,854 నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీల్లో 334 పార్టీల తొలగింపు తర్వాత 2,520 రాజకీయ పార్టీలు రిజిస్టర్ జాబితాలో ఉన్నట్లు ఈసీ వివరించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడించింది.

## ఈ పోలీస్ స్టేషన్లకు భలే డిమాండ్

- పోస్టింగ్‌ల కోసం పోటీ
- ట్రాన్స్‌ఫర్ ఉండటంతో ప్రయత్నాలు ముమ్మరం

**టి మీడియా, ఆగస్టు 9,ఉమ్మడి మహబూబ్‌నగర్ :**




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని పోలీసు స్టేషన్‌లకు భలే డిమాండ్ ఉంది. అక్కడికి వెళ్లేందుకు చాలా మంది పోటీపడి ఆ స్థానాలు దక్కించుకుంటున్నారు. విధుల్లో చేరిన కొంతకాలానికే స్థాన చలనం తప్పనిసరిగా ఉంది. కొందరు పోలీసులు నచ్చిన చోటు కోసం ఆసక్తి కనబరుస్తున్నారు. మరి ప్రయోజనం ఏమిటో బేరీజు వేసుకొని మరీ బదిలీపై వెళ్తున్నారు.ఇటీవల తుంగభద్ర తీరప్రాంత పోలీస్? స్టేషన్?కు రెండు నెలల క్రితం పెద్ద మొత్తంలో నగదు ఇచ్చి ఓ ఎస్సై అక్కడికి వచ్చినట్లు తెలిసింది. అక్కడ ఇసుక దందా నడుస్తుండటంతో ఓ నేత తనకు అనుకూలమైన వ్యక్తిని తెచ్చుకున్నాడనే ఆరోపణలున్నాయి.నారాయణపేట జిల్లాలో జాతీయ రహదారి వెంట ఉన్న రెండు స్టేషన్లు, కృష్ణా తీరం వెంట ఉన్న రెండు ఠాణాలకు కూడా బాగా డిమాండ్ ఉంది.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇసుక దందా నడిచే పరిధిలోని ఠాణాలకు రావడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

పోలీసులకు కావాల్సిన స్థానం కోసం ఆ ప్రాంత నేతలను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఎంతటి ఖర్చుకైనా వెనకాడటం లేదు. రాష్ట్ర స్థాయి, పక్క జిల్లాల నేతలతోనూ పైరవీలు చేయించుకుంటున్నారు. జాతీయ రహదారులు, నదీతీరాలు, జిల్లా, నియోజకవర్గ కేంద్రాలతో పాటు, ఆదాయ మార్గాలున్న ఠాణాలు ఇష్టపడుతున్నారు. గనులు, ఇసుక, పరిశ్రమలు, క్రైమ్?రేట్? ఎక్కువగా ఉండే ప్రాంతాలు ఎంచుకుంటున్నారు. ఇప్పటికే అక్కడున్న వారిని తప్పించి మరీ పోస్టింగులు తెచ్చుకుంటున్నారు. అతి త్వరలో ఎస్సైల ట్రాన్స్?ఫర్? ఉండటంతో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

### ఎక్కడెక్కడంటే :

వనపర్తి జిల్లా పరిధిలో 44 నేషనల్ హైవేల వెంట ఉన్న ఓ ఠాణాలో ఐదు నెలల క్రితం సబ్ ఇన్‌స్పెక్టర్ స్థానం ఖాళీ కావడంతో చాలా మంది పోటీ పడ్డారు. కానీ చివరకు ఓ నేత సహకారంతో ఒక వ్యక్తి చేరడంతో చర్చనీయాంశమైంది. ఈ ఎన్?హెచ్? వెంట ఉన్న మరో ఠాణాకు ఎస్సై బదిలీపై రాగా అక్కడున్న అధికారి నాయకుడి అండతో రిలీవ్ కాలేదు.మహబూబ్?నగర్?లో పరిశ్రమలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సర్కిల్?కు డిమాండ్ ఉంది. 6 నెలల క్రితం ఎస్సై ఆకస్మికంగా బదిలీ జరిగి కొత్త అధికారి చేరారు. ఇదే ఠాణాలో పనిచేసి ఓ ఎస్సై జిల్లాకు వెళ్లగా కొన్నాళ్లకే పాత ఠాణా పక్క మండలంలో చేరారు. ఇసుక దందా ఆరోపణలు రావడంతో అధికార పార్టీ నేత అండతో మళ్లీ గతంలో పనిచేసిన పోలీస్తి? స్టేషన్?లో తిష్ఠవేశారు.జోగులాంబ గద్వాల జిల్లాలచి 44వ జాతీయ రహదారికి సమీప స్టేషన్?కు చెందిన ఎస్సై ఉన్నట్లుండి బదిలీ అయ్యారు. ఆ స్థానం కోసం ఓ అధికారి భారీ మొత్తంలోనే డబ్బును సమర్పించుకున్నట్లు తెలిసింది. ఇదే జిల్లాలో నేషనల్? హైవేలు ఆనుకుని ఉన్న రెండు ఠాణాల్లో పోస్టుల కోసం కొందరు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓ నేత కనుసన్నల్లోనే బదిలీలు అవుతున్నట్లు సమాచారం.

# పురాతన పద్ధతిలో ఆలయాల మరమ్మతులు

- సున్నం, బెల్లం, కరక్కాయలతో మిశ్రమం

**టి మీడియా, ఆగస్టు 9,అమరావతిబ్యూరో :**
భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. అద్భుతమైన శిల్పకళ, ఆకట్టుకునే కట్టడాలను చూసేందుకు దేశవిదేశాల నుంచి ఎంతోమంది వస్తుంటారు. వందల ఏళ్లనాటి పురాతన ఆలయాలను పరిరక్షించేందుకు, మరమ్మతులు చేసేందుకు భారతీయ పురావస్తుశాఖ (%ూూ×%) చర్యలు చేపడుతోంది. అయితే ఆ శాఖ పరిధిలోకి రాని ఆలయాలు, చారిత్రక కట్టడాలు చాలానే ఉన్నాయి. ఆ దేవాలయాలు పాడైతే వాటిని నిర్వహిస్తున్న సంస్థలు అవగాహన లేమితో సిమెంట్, కాంక్రీటు వంటి పదార్థాలతో మరమ్మతులు చేపిస్తున్నారు. దీనివలన వాటి నాణ్యత దెబ్బతింటోంది.పురాతన ఆలయాలను పరిరక్షించేందుకు పుణెకు చెందిన 'శ్రీ వెంకటేశ్వర ఛారిటబుల్, రిలిజియస్ ట్రస్ట్' ఆంధ్రప్రదేశ్? లోని కొన్ని ప్రముఖ దేవాలయాలను పురాతన పద్ధతిలో మరమ్మతులు చేపడుతోంది. తద్వారా వాటికి తిరిగి పునర్వైభవం తీసుకురావడానికి కృషి చేస్తోంది. ఆ ట్రస్ట్ ఛైర్మన్ పి.వెంకటేశ్వరరావు తెలుగువారు కావడంతో ఏపీలోని ఆలయాల పునరుద్ధరణకు సొంత నిధులతో మరమ్మతులు చేస్తున్నారు. పురావస్తుశాఖలో 38 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి కట్టడాల పరిరక్షణ విభాగ సంచాలకుడిగా రిటైర్? అయిన ఆర్?ఎస్? జామ్వాల్ ఈ ట్రస్ట్‌లో కీలకంగా వ్యవహరిస్తూ దేవాలయాల మరమ్మతులను పర్యవేక్షిస్తున్నారు.



**ఎలా చేస్తారు?**
బెల్లం, కరక్కాయలు, బెండకాయలు, ఒకరకమైన చెట్టు జిగురు, జనపనార, మినపపప్పు, సున్నాన్ని తొట్లులో వేసి 20 రోజులపాటు నానబెడతారు. ఈ పదార్థాలన్నింటినీ కలిపి చిక్కటి జిగురులా తయారుచేస్తారు. ఆ మిశ్రమాన్ని ఆలయాల పైకప్పుపై పూసి బంగాళాపెంకులు అతికిస్తారు. దీంతో ఆలయాల లోపలకు చుక్క నీరు కూడా రాకుండా ఉంటుంది. చోళులు, కాకతీయులు, పల్లవులు, విజయనగర రాజుల కాలంలో నిర్మించిన ప్రసిద్ధ కట్టడాలకు, ఆలయాలకు ఈ విధానాన్నే అనుసరించేవారు. ఇలా మరమ్మతులు చేయడం వలన కనీసం 200 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉంటాయి.పురాతన పద్ధతిలో సున్నం, బెల్లం, కరక్కాయలు, బెండకాయలు, ఒకరకమైన చెట్టు జిగురు, జనపనార, మినపపప్పు తదితరాలు వేసి తయారుచేస్తున్న మిశ్రమం

**ప్రాచీన పద్ధతిలో పనులు**
ఎలాంటి నిర్మాణం శిథిలం అవ్వడానికి అయినా ముఖ్యమైన కారణం వాటి పైకప్పు దెబ్బతినడమే. అదే విధంగా గాలిగోపురాలు, రాతి స్తంభాలు, దూలాలు వంటివి నీరు చొరబడితే పగుళ్లు ఏర్పడి కాలక్రమేణా అవి దెబ్బతింటాయి. వందల, వేల సంవత్సరాల క్రితం నిర్మించిన కట్టడాలకు ఆనాడు ఉపయోగించిన పద్ధతుల్లో మరమ్మతులు చేస్తేనే అవి మరికొన్ని ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉంటాయి. 'శ్రీ వెంకటేశ్వర ఛారిటబుల్, రిలిజియస్ ట్రస్ట్' పురాతన ఆలయాలు, కట్టడాల మరమ్మతు పనులను ఉచితంగా చేస్తోంది.ఏయే దేవాలయాల్లో చేస్తారంటే?: శ్రీకాళహస్తిలో 6 కోట్ల రూపాయలతో 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పైకప్పు పనులు చేశారు. సింహాచలంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపట్టిన పైకప్పు పనులు పూర్తికావచ్చాయి. శ్రీశైలంలో 24,000 చదరపు అడుగుల్లో పైకప్పు, స్తంభాల మరమ్మతులు చేస్తున్నారు. తిరుపతిలో విజయనగర రాజుల కాలంలో నిర్మించిన అలిపిరి పాదాల మండపానికి మరమ్మతుల కోసం 3 కోట్ల రూపాయల వరకు వెచ్చించనున్నారు.పురావస్తుశాఖ ప్రమాణాల ప్రకారమే: పురావస్తుశాఖ ప్రమాణాల ప్రకారమే పనులు చేస్తున్నామని పురావస్తు శాఖ శాసనాల విభాగం సంచాలకుడు కె.మునిరత్నంరెడ్డి తెలిపారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రాఖీ సంబురాలు

**టి మీడియా, ఆగస్టు 9,ఖమ్మం:**




స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులలో బాలికలు తమ తరగతి బాలుర ముంజేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను పాఠశాలలో ప్రతి తరగతిలో హుషారుగా నిర్వహించారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. పురాణాల కాలం నుండి రక్షాబంధన్ ఉత్సవాలకు మన దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ దేశంలోనూ లేని వేడుకలు అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములు నిత్యం రక్షణ కల్పించడానికి, శ్రేయస్సును ఆకాంక్షించడానికి ఉత్సవాలు జరుపుకునే సాంప్రదాయం ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని తెలిపారు.అమ్మ పదంలోని 'అ' నాన్న పదంలోని 'న్న' కలిసి అన్నగా తమ సోదరీమణులకు నిత్యం రక్షణ కవచంగా నిలుస్తున్న సాంప్రదాయ సంబంధ బాంధవ్యాలు మన సమాజం విలువను దశదిశలా చాటి చెప్తున్నాయని పేర్కొన్నారు. ఈ రక్షాబంధన్ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రక్షా బంధన్ వేడుకల్లో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**టీ మీడియా ,ఆగస్టు 9 , ఆత్మకూరు:**
రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని స్వగృహంలో తన సోదరీమణుల చేత రాఖీలు కట్టించుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ డెయిరీ పశుసంవర్ధక క్రీడా యువజన శాఖ మరియు మత్స శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి. మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి. అన్నా చెల్లెళ్ళు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగని , నియోజవర్గ ప్రజలంతా రాఖీ పండుగను సుఖ సంతోషాలతో, ప్రేమ ఆప్యాయతలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత, ఇతరకుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐటీఐ కళాశాలల్లో 28 వరకు స్పాట్ ప్రవేశాలు

**టీ మీడియా, ఆగస్టు 8, మహబూబాబాద్ :**
జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు, కొత్తగా ఏర్పడిన అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్ (ఏటీసీ)ల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఈనెల 28 వరకు స్పాట్ ప్ర వేశాలు కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాబులి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు స్పాట్ లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్ https://iti.telangana.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ లకు ఈనెల 28 వరకు ప్రతీ రోజు ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. 1 ఆగస్టు, 2025 వరకు విద్యా ర్థులకు 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు సంబంధిత అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. సీట్ల భర్తీ ప్రక్రియ మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించబడునని తెలిపారు. మొదటి, రెండో దపాలలో దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందని అభ్యర్థులందరు నేరుగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశానికి హాజరుకావచ్చున్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న, వారందరూ వెరిఫికేషన్ అయిన కాకున్నా కూడా అడ్మిషన్ కు అర్హులని అన్నారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరా లకు సెల్ నెంబర్ : 7731971811, 9491192795లి ను సంప్ర దించాలన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 9, ముదిగొండ**



మండల వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో రాఖీ దుకాణాల వద్ద వద్ద సందడి నెలకొంది. రక్షా బంధన్‌ను కుల మతాలకు అతీతంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని, రాఖీ అంటే రక్షణ అని అర్థంతో సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుందని పెద్దలు చెబుతున్నారు. సోదరికి సోదరుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని రాఖీ పండగ ఘనంగా నిర్వహించారు. కాగా వెంకటాపురం గ్రామంలో చిన్నారి బంక కృతిక (పింకీ) తన సోదరులు బంక శ్యామ్, యశ్వంత్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపింది.

# పోలీస్ స్టేషన్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 9 ,ఆత్మకూర్:**



రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ తోటి సిబ్బందికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంచిపెట్టి సోదర%-%సోదరీ ప్రేమను పంచుకున్నారు. పరస్పర విశ్వాసం, సౌహార్దం, స్నేహబంధాన్ని మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎస్సై 2 హిమబిందు మరియు మహిళా కానిస్టేబుల్ పుష్పలత మరియు కృష్ణవేణి గార్లు ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ మరియు కానిస్టేబుల్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయ చేశారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- చిత్రపటానికి నివాళులు

**టి మీడియా, ఆగస్టు 9, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ లో శనివారం ప్రపంచ ఆదివాసీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణకై వారిని చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీ దివస్ గా 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, ఆదివాసీలకు ఆరాధ్యుడైన కొమురం భీం, బిర్సా ముండా సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొమరంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, భాష, భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు. ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఆదివాసీ నాయకులు బట్టా సత్యనారాయణ పోడియం అనిల్, తెల్లం వీరభద్రం లు మాట్లాడుతూ,మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఆదివాసీ వేడుకలు నిర్వహించుట చాలా ఆనందంగా ఉందని, ఇది ఆదివాసీలపట్ల ఉన్న ప్రేమను చిత్తశుద్ధిని తెలియజేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు,మండల అధ్యక్షునికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓరుగంటి రమేష్ బాబు, బేతం రామకృష్ణ , కారం శ్రీను, బారాసు సంపత్, గొల్లపల్లి నరేష్, పాయం సర్వేశ్వరరావు, ఎస్.కె . మోసీన్, కోలా శశికాంత్, తాటి రామారావు, కొండ్రు రామచంద్రయ్య, తాటి భద్రయ్య, కలేటి వీరయ్య, సోడే చుక్కయ్య, మడకం దేవా, శెట్టిపల్లి ధర్మారావు, సబ్కా పిచ్చయ్య, సోలం నారాయణ, తంగెళ్ల రాజు, అనుబత్తుల సతీష్, సోడ్ జోగయ్య, కుర్సం చందు, పాయం సాయి, పోడియం పవన్, సోడి ధర్మయ్య, సవలం నిర్మయ్య, సోడి గణేష్, మడివి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే అదివాసీల హక్కులకు రక్షణ

- ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**టీ మీడియా,ఆగస్టు9,సింగరేణి(కారేపల్లి):**



పోరాటాలతోనే ఆదివాసీలకు హక్కులకు రక్షణ సాధ్యమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ, తుడుందెబ్బ జిల్లాఅధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కారేపల్లిలో తుడుందెబ్బ జిల్లా నాయకులు కల్తి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో ఆదివాసీలు కొమరం భీం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలు, డప్పుల దరువుతో ర్యాలీగా బస్టాండ్ సెంటర్, సినిమాహాల్ సెంటర్ మీదిగా కొమరం భీం సెంటర్‌కు చేరుకుంది. ఈసందర్బంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ నేటికి విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి ఆధివాసీలకు అందటం లేదన్నారు. అడవులపై కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని, పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉందని వాటిని రద్దుచేసి అటవీ సంరక్షణ నియమాలు పేరుతో 2023లో కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్ ను సృష్టిస్తామంటూ మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసాల రాంబాబు, సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి యదల్లపల్లి శ్రీనివాస్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, రాజకీయ జేఏసీ అధ్యక్షులు కుర్సం సత్యనారాయణ, హెల్త్ సెంటర్ ఉద్యోగుల సంఘం నాయకురాలు జ్యోతి, తుడుందెబ్బ నాయకులు ఈసం భాస్కర్, వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం, తాటి రామారావు, తాటి సరోజిని, బొర్రా స్వామి, పొడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆదివాసీ గిరిజనసంఘం ఆధ్వర్యంలో

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఊటవాగు, పాటిమీదిగుంపు గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలల్లో ఆదివాసీ గిరిజనసంఘం జిల్లా అధ్యక్షప్రధానకార్యదర్శులు వజ్జా రామారావు, దుగ్గి కృష్ణలు పాల్గని మాట్లాడారు. ఈకార్యక్రమాలలో నాయకులు కరపటి సీతారాములు, గంగరాజు సోమయ్య, ముఖేశ్, రవీందర్, చిన్నరామచంద్రయ్య, ఎట్టి రాములు, వీసం కోటేశ్, బుర్ర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు..

**టి మీడియా, ఆగస్టు 9,హైదరాబాద్ :**



ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ చీఫ్, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. అక్కాచెల్లెళ్లు కలిసి కేసీఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఆశీర్వదించారు. ఈ రాఖీ వేడుకల్లో కేసీఆర్ సతీమణి శోభ, అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ పాల్గొన్నారు.

# 1336 కి.మీ మేర రైల్వే లైన్ల నిర్మాణం

- రూ.32,982 కోట్ల పనులకు డీపీఆర్

**టి మీడియా, ఆగస్టు 9,అమరావతిబ్యూరో ::**




రాష్ట్రంలో వివిధ మార్గాల్లో కొత్త రైల్వేలైన్ల నిర్మాణం, ప్రస్తుతమున్న లైన్లకు అదనంగా మరికొన్నింటిని కలిపి మొత్తం 1,336.60 కి.మీ. మేర రైల్వేలైన్ల నిర్మాణానికి సంబంధిత శాఖ అధికారులు రైల్వేబోర్డుకు ప్రతిపాదనలు పంపారు. అనంతరం వీటికి దాదాపు రూ.32,982 కోట్ల ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు.ఇందులో భద్రాచలం-కొవ్వూరు 70.30 కిలోమీటర్లు, ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కిలోమీటర్లు, అట్టిపట్లు-పుత్తూరు 30 కిలోమీటర్లు (ఏపీ పరిధిలో) కలిపి మొత్తం 205.61 కిలోమీటర్ల కొత్త లైన్లు ఉన్నాయి. మిగిలినవి వివిధ ప్రధాన మార్గాల్లో రద్దీ పెరగడంతో అదనంగా రెండు, మూడో, నాలుగో లైన్ల నిర్మాణానికి అధికారులు డీపీఆర్‌లు సిద్ధం చేసి రైల్వేశాఖకు పంపారు.రైల్వే నిధులతో భద్రాచలం-కొవ్వూరు లైన్: భద్రాచలం-కొవ్వూరు కొత్త లైన్‌లో సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు 118.9 కిలోమీటర్లు నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంది. భద్రాచలం రోడ్డు నుంచి సత్తుపల్లి వరకూ ఇప్పటికే లైన్?ను నిర్మించారు. మిగిలిన 118.9 కిలోమీటర్లలో తెలంగాణ పరిధిలో 48.58 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్ పరిధిలో 70.315 కిలోమీటర్లు ఉంది. ఈ మార్గం సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, పొంగుటూరు, చిన్నయ్యగూడెం, దేవరపల్లి వైపుగా కొవ్వూరు వద్ద విజయవాడ-విశాఖపట్నం రైల్వే లైన్‌లో కలుస్తుంది.ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ.1,695.71 కోట్లు వ్యయం అవుతుందని డీపీఆర్‌లో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వ్యయంలో కొంత భాగం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు భరించాలని, లేకపోతే ఈ ప్రభుత్వాలే భూమిని సేకరించి ఇవ్వాలని రైల్వేబోర్డు తెలిపింది. కానీ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రాజెక్టును పూర్తిగా రైల్వే నిధులతోనే చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాయడం గమనార్హం.ఏపీకి ఈ సంవత్సరం రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పది రెట్లు పెంచామన్నారు. కేంద్ర బడ్జెట్?లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. ఏపీలో మొత్తం రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. అమృత్ పథకం కింద దాదాపు 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏపీలో సైతం వంద శాతం రైల్వేలు విద్యుద్దీకరణ జరిగాయని కేంద్రమంత్రి అన్నారు.ఏపీ రైల్వే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఏపీలో పది సంవత్సరాలలో 743 అండర్ పాస్‌లు, పైవంతెనల నిర్మాణం జరిగిందన్నారు. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు మొదలు కానుందన్నారు.

# పూర్తికాని అంతర్గత రహదారులు

- కురకుపోతున్న వాహనాలు

**టీ మీడియా,ఆగస్టు9,సింగరేణి(కారేపల్లి):**
మండల కేంద్రమైన కారేపల్లిలో అంతర్గత రహదారులు అసంపూర్తిగా మిగిలిపోవటంతో ఆప్రాంత వాసులకు అవస్థలు తప్పటం లేదు. ఆసంపూర్తి రహదారుల మీద నుండి వాహనాలు వెళ్లితే ఆ రహదారులపై కురకుపోతున్నాయి. కారేపల్లి సంత సమీపంలోని గేటుకారేపల్లి రోడ్డు నుండి పాత సోసైటీ కార్యాలయం వరకు పురాతన కాలం నాటి నుండి గ్రామస్తులు ఈ దారిని అధికంగా వినియోగిస్తుంటారు. ఆ రహదారి 400 మీటర్లు ఉండగా దానిలో 200 మీటర్లు వరకు అధికారులు సీసీ రోడ్డు వేసి వదిలివేశారు. సింగరేణి ప్రాథమిక పాఠశాల ఎదురుగా సీసీ రోడ్డు కాక పోవటంతో ఆ ప్రాంతం అంత బురద మయంగా మారి విద్యార్థులతో పాటు ఆ రహదారి వెంట వెళ్లే వారికి అవస్థలు తప్పటం లేదు. శనివారం ఆ రహదారిమీదిగా దక్షిణ మధ్య రైల్వే ట్రాక్ దిమ్మెల లారీ వెళ్తూ సోసైటీ కార్యాలయం ఎదుట మట్టిలో కురక పోయింది. బయటకు తీయటం కష్టంగా మారటంతో రైల్వే సిబ్బంది లారీ పై నుండి దిమ్మెలను ప్రత్యేక క్రేన్ ద్వారా క్రిందకు ఆన్ లోడు చేసి లారీని బయటకు తీశారు. కారేపల్లి మోడల్ స్కూల్ కు వెళ్ళు రహదారి సైతం అసంపూర్తిగా 50 మీటర్ల రోడ్డు ఆగిపోయి అవస్థల పాలు చేస్తుంది. ఇప్పటికైనా ఆధికారులు అసంపూర్తిగా మిగిలిన సీసీ రహదారులను వెంటనే పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.



# నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం

- నలుగురు మృతి

**టి మీడియా, ఆగస్టు 9,ఉలవపాడు :**



నిత్య జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేం. మరీ ముఖ్యంగా రహదారి మీద ప్రయాణం చేసేటప్పుడు ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా ఓ కుటుంబం దైవ దర్శనం మరియు తమ చిన్నారి పుట్టువెంట్రుకల కోసం తిరుమలకు బయల్దేరారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి ఆనందంగా 9 మంది కుటుంబ సభ్యులు తిరుమలకు బయల్దేరారు.కాసేపు వీరి ప్రయాణం సజావుగా సాగింది. ఆ కుటుంబ సభ్యుల సంతోషాన్ని చూసి ఆ విధికి కన్నుకుట్టిందేమో ఇంతలోనే ఊహించని ప్రమాదం ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. వీరు ప్రయాణిస్తున్న వాహనం లారీని ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో నలుగురు మరణించగా మరో ఐదుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాద ఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది.దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పల్నాడు జిల్లా మాచవరం మండలం కొత్త గణేశునిపాడులో చిన్న వెంకటేశ్వర్లు, సుభాషిణి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు అభినయ కృష్ణ (3) పుట్టువెంట్రుకలను తీయించుకునేందుకు తొమ్మిది మంది కుటుంబ సభ్యులతో కలిసి తుపాన్ వాహనంలో తిరుమలకు బయల్దేరారు. శనివారం తెల్లవారుజామున మార్గమధ్యంలో నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం చాకిచెర్లకు వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న వాహనం లారీని వేగంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో శ్రీనివాసరావు (60), సుభాషిణి (30), వెంకట నర్సమ్మ (55), అభినయ కృష్ణ (3) మృతి చెందగా మరో ఐదుగురు గాయపడ్డారు. సుభాషిణి అభినయ కృష్ణ తల్లికాగా, వెంకట నరసమ్మ నానమ్మ. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరుకు తరలించారు. మరోవైపు ఈ ప్రమాదంతో రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మరోవైపు కావలి ఆసుపత్రిలో చిన్న వెంకటేశ్వర్లు కుమారుడి మృతదేహంపై పడి రోదించడం అందరినీ కలచివేసింది. తమవారు విగతజీవులుగా పడి ఉండటం చూసి కుటుంబ సభ్యులు, బంధువులు రోదనలు మిన్నంటాయి. ఈ ప్రమాదంతో కొత్త గణేశునిపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

**చాకిచెర్ల ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి :**
చాకిచెర్ల రోడ్డు ప్రమాదంపై మంత్రులు గొట్టిపాటి రవి, డోలా బాలవీరాంజనేయస్వామి, మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వెళ్తూ ప్రాణాలను కోల్పోవడం మనసును తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# ట్రాన్స్ ఫార్మర్ల రాగి అమ్ముతున్న ఐదుగురు అరెస్టు


**టి మీడియా, ఆగస్టు 9, పినపాక ప్రతినిధి:**



పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం పోలీసు స్టేషన్ పరిధి లో పలు దొంగతనాల్లో నిందితులుగా, రైతుల పంట పొలాలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలో ఉన్న రాగిని దొంగిలించి హైదరాబాద్, పాల్వంచ స్క్రాప్ దుకాణాలలో విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుబడిన వ్యక్తుల వద్ద నుండి 258 కేజీల రాగి, ఒక కియా కారు, స్కూటీ, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏడూళ్ళ బయ్యారం సీఐ ఏర్పుల వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**టి మీడియా, ఆగస్టు 9,ధన్వాడ :**



అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, అనుబంధానికి ప్రతిరూపమైన రక్షాబంధన్ వేడుకలు నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పద్మశాలి సంఘం వారు భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ధన్వాడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మార్కండేయ స్వామి దేవాలయంలో పాత యజ్ఞోపవీతాల స్థానంలో కొత్త యజ్ఞోపవీతాలు ధరించారు.మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పలువురు సోదరులకు తమ అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి కట్న కానుకలు పొందారు. ఈ కార్యక్రమంలో పూజారి లోకేష్ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉదయభాను నాయకులు కించ భాస్కర్ బాలయ్య వెంకటేష్ రాజు, జయప్రకాష్ మాకం సురేందర్ రంగయ్య మార్గం వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

